
నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com


17 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


గురువారం 27 జూన్ 2024 పేజీలు 8


# ఖేడ్ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలో గల ఏరియా ఆసుపత్రి ని బుధవారం ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది ఆసుపత్రి లో రోగులను పట్టించుకోవడం లేదని అటెండెన్స్ సరిగా లేదని పారిశుద్ధ్యం తదితర అంశాల పై శాసన సభ్యులు సిబ్బంది పై ఫైర్ అయ్యారు.ఇకనుండి డాక్టర్ లు సమయపాలన పాటించాలని పారిశుద్ధ్య కార్మికులు ఆసుపత్రిని శుభ్రంగా ఉంచాలని నర్సులు మిగతా సిబ్బంది రోగులను కంటికి రెప్పలా చూసుకోవాలని ఆదేశించారు ప్రజలకు కష్టపెడితే సహించనని కఠినమైన చర్యలు తీసుకుంటానని అన్నారు గత కొంత కాలంగా చాలా కంప్లైంట్స్ వస్తున్నాయని నేను మాల్లోకాసరి వచ్చే లోపు అన్ని మారాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ

కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ సెట్ మాజీ ఎంపీటీసీ పండరీ రెడ్డి కౌన్సిలర్ లు వివేకానంద హన్మాండ్లు రామకృష్ణ నర్సింలు రమేష్ చౌహన్ ముదిరాజ్ శంకర్ సద్దాం లోకేస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు





# అంగన్ వాడి కేంద్రాలలో...

## పూర్వ ప్రాథమిక విద్య ప్రారంభానికి చర్యలు




**రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; అంగన్ వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. మంగళవారం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధి పై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ గత 5 నుంచి 6 సంవత్సరాలుగా పిల్లల సంక్షేమం కోసం కృషిచేసిన ప్రముఖమైన స్వచ్ఛంద సంస్థల సహకారంతో అంగన్ వాడి సెంటర్ల అభివృద్ధి కార్యాచరణ, పిల్లలకు నేర్పాల్సిన పాఠ్యాంశాలు, పిల్లల అభివృద్ధి తీసుకోవాల్సిన చర్యల ప్రణాళిక రూపొందించామని అన్నారు.జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని చిన్న వయసులో పిల్లలకు నేర్పాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, అంశాలు, నైపుణ్యాలతో కోర్సు సిద్దం చేశామని, అంగన్ వాడి సెంటర్లలో పిల్లలకు నేర్పించాల్సిన అంశాల ను వివరిస్తూ అంగన్ వాడి టీచర్లకు ప్రత్యేక బుక్ లెట్ రూపొందించామని, జూలై మొదటి వారం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్ వాడి టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య పై శిక్షణ పూర్తి చేయాలని కలెక్టర్ లకు ఆమె సూచించారు. ప్రతి అంగన్ వాడి సెంటర్ లో ప్లే మ్యాట్ ఏర్పాటు చేయాలని, దీనిని రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని, అదే విధంగా జిల్లా స్థాయిలో సంక్షేమ శాఖ వద్ద అందుబాటులో ఉన్న నిధులతో ప్రతి అంగన్ వాడి కేంద్రంలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్ వేయించాలని అన్నారు.






అంగన్ వాడి కేంద్రాలలో సివిల్ వర్క్స్ కోసం మంజూరు చేసిన నిధులను వినియోగించుకుంటూ ప్రతి అంగన్ వాడి కేంద్రంలో త్రాగు నీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మత్తు మొదలగు పనులు పూర్తి చేయాలని అన్నారు.


వివరాలు 2లో


# ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు సరైన వైద్యం అందించాలి

- జహీరాబాద్ ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ.
- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తతో ఉండాలి.
- రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు రిఫరల్ చేయొద్దు.

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తత తో ఉండాలని, వారి సరైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.బుధవారం జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిని ఆమె అకస్మిక తనిఖీ నిర్వహించడం సందర్భంగా సిబ్బందితో ఆమె మాట్లాడారు. ఆసుపత్రి సిబ్బంది బయోమెట్రిక్ హాజరు విధానం తప్పనిసరిగా పాటించాలి అన్నారు. ఆస్పత్రిలో శుభ్రత పాటించాలని, మెనూ ప్రకారం రోగులకు సహాయకులకు ఆహారం అందించాలన్నారు.లేబరు రూము, ప్రసూతి వార్డు , ఫిమేల్ వార్డ్, పిల్లల టీకాల గదులు,ఆరోగ్య మిత్ర, చిన్న పిల్లలు ఓపి ఏఎంసీ, ఐ సి టి సి ల్యాబ్, ఆరోగ్య శ్రీ వార్డ్, చిన్నపిల్లల వార్డ్, లను పరిశీలించారు . ఆసుపత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వ ఆసుపత్రులకు మాత్రమే రోగులను పంపాలని, ప్రైవేట్ ఆసుపత్రులకు రోగులను పంపొద్దు అన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్ల తో మాట్లాడారు, వైద్య సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో కావలసిన సౌకర్యాల గురించి వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్ ఏం ఓ నాగరాజ్ శర్మ, ఆర్డీవో రాజు, డాక్టర్లు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.,

# అంగన్ వాడి కేంద్రాలలో...

## పూర్వ ప్రాథమిక విద్య ప్రారంభానికి చర్యలు

*మొదటిపేజీ తరువాయి...*

జిల్లా స్థాయిలో జరుగుతున్న అంగన్ వాడి శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, అంగన్ వాడి కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఏక రూప దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.జూలై నెలలో అంగన్ వాడి పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని, అప్పటి వరకు నిర్దేశించిన పనులు పూర్తి చేయాలని అన్నారు. చిన్నపిల్లల్లో పోషక లోపాల నివారణకు కట్టెదటమైన చర్యలు తీసుకోవాలని, ముందస్తుగా పోషక లోపం గల పిల్లలను అంగన్ వాడి టీచర్ల ద్వారా గుర్తించాలని అన్నారు.ప్రతి గ్రామం, పట్టణ ప్రాంతాల్లో ఉన్న అంగన్ వాడి టీచర్లు వారి పరిధిలో ఉన్న పిల్లల ఎదుగుదల గణనించాలని, అవసరమైన వారికి అదనపు పౌష్టికాహారం, పోషకాలు అందించాలని అన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఉన్న 1 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్ వాడి కేంద్రాలలో రిజిస్టర్ చేయించి వారికి రెగ్యులర్ గా పౌష్టికాహారం అందించాలని అన్నారు.అంగన్ వాడి కేంద్రాలలో ఉన్న పిల్లల ఎదుగుదల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, వయసుకు తగిన బరువు ఎత్తు లేని పిల్లలను గుర్తించాలని, పిల్లల లో ఉన్న ఎదుగుదల, మానసిక సమస్యలను ముందస్తుగా గుర్తిస్తే వాటిని త్వరితగతిన పరిష్కరించె అవకాశం ఉంటుందని అన్నారు.

ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు దివ్యాంగ సర్టిఫికెట్ త్వరితగతిన అందించేందుకు సదరం క్యాంపులలో అవసరమైన మేర స్లాట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.వృద్ధుల సంక్షేమం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 14567 ద్వారా జిల్లాలో ఎవరైనా వయోవృద్ధులు వారి పిల్లలు– సంతానము లేదా వారసులు సరిగ్గా చూసుకోనట్లయితే, వారి సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహించినట్లయితే, వారికి అందాల్సిన కనీస అవసరాలతో పాటు జీవించే హక్కును కాలరాయడం, దుర్భాషలాడడం భౌతిక హింస ,శారీరక, మానసిక హింసలకు గురి చేసినట్లయితే వారిపై చట్టరీత్యా తగు చర్యలు జైలు శిక్ష, జరిమానా విధించడం జరుగుతుందని ఈ సందర్భంగా సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో మాట్లాడుతూ, ఎన్ హెచ్ టి ఎస్ డిజిటల్ సర్వే పూర్తి చేయాలి. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో వున్నా స్లం ఏరియా లో పూర్తి గా కవరేజ్ చేయాలి.పిల్లలు పెరుగుదల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.పాపులేషన్ ఎక్కువ లేని ప్రాంతాల నుండి అంగన్వాడీ కేంద్రాలను పాపులేషన్ ఎక్కువగా ఉన్న వేరే ప్రాంతానికి మార్చే అవకాశాలను పరిశీలించాలన్నారు.ఎర్లీ చైల్డ్ హుడ్ ట్రైనింగ్ ఎడ్యుకేషన్ సిలబస్ అంగన్వాడీ సిబ్బందికి సిలబస్ అర్థమయ్యేటట్టు శిక్షణ ఇవ్వాలని అన్నారు. గ్రామాలలో బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించాలని, గ్రామస్థాయిలో న్యూట్రిషన్ హెల్త్ డే కార్యక్రమాలు జరపాలని అన్నారుగ్రామ సభలు ఏర్పాటు చేసి బరువు తక్కువ ఉన్న పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు.అంగన్వాడి సెంటర్లలో బిల్లింగ్ రిపేర్లకు టాయిలెట్లకు, తాగునీరు కనెక్షన్ వంటి మౌలిక సదుపాయాలు, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం తో త్వరితగతను పనులు పూర్తి అయ్యేటట్టు చూడాలన్నారు.ఈ వీడియో సమిక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, సంబంధిత సిడిపివోలు అధికారులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న వి.ప్రవీణ్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్నబస్తి'లో గల మల్లికార్జున స్వామి ఆలయంలో బుధవారం వ్యాపారుల సంఘం ప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యాపారుల సంఘం ప్రతినిధులు మల్లన్నస్వామి'కి ప్రత్యేక పూజలు నిర్వహించి పారిశ్రామిక వాడలోని పేద ప్రజలకు అన్నదానం చేశారు.ఈ అన్నదాన కార్యక్రమంలో ఆలయ అర్చకులు రవి, కమిటీ సభ్యులు వి.యాదిరెడ్డి , ప్రవీణ్ రెడ్డి, స్థానిక నాయకులు కృష్ణ రెడ్డి , దిగంబర్, కృష్ణ , శివ , వ్యాపార సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి సర్కారు విద్యారంగంపై సవతి తల్లి ప్రేమ

– ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల పవన్ కుమార్
– ఏబీవీపీ ఆద్వర్యంలో పాఠశాలల బంద్



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని బుధవారం ఏబీవీపీ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ కు పిలుపు ఇచ్చారు. దీనిలో భాగంగా పటాన్ చెరు పట్టణంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను మూసి వేయించారు. అనంతరం ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల పవన్ కుమార్ మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి సర్కారు విద్యారంగంపై సవతి తల్లి ప్రేమ చూపెడుతూ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు ప్రారంభం అయ్యి పది నుంచి పదిహేను రోజులు పూర్తయిన ఇంత వరకూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించక పోవడం సిగ్గు చేటని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌళిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తూ విద్యా వ్యాపారాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ విద్యాసంస్థలకు తొత్తులుగా మారి పరోక్షంగా వారికి సహకరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ పేదలకు ఉచిత విద్య అందకుండా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని, ప్రభుత్వ నిబంధనల కు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో బుక్స్, స్టేషనరీ, యూనిఫాం, షూస్ పేర్లతో చేస్తున్న వ్యాపారాన్ని అరికట్టాలి అని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌళిక సదుపాయాలు కల్పించాలని చెప్పారు. మెగా డీఎస్సీ ద్వారా 25వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేదల కోసం 25సీట్లు కేటాయించాలని, ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈవో పోస్టు భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్, స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ సభ్యులు సాత్విక్, రోహిత్, నిహంత్, ప్రణీత్, తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్‌లో ప్రధాన సమస్యలను పరిష్కరించాలి

– నూతన జోనల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; పటాన్ చెరు డివిజన్ లో ప్రధాన సమస్యలను పరిష్కరించాలని పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ నూతన జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డిని కోరారు. హైదరాబాద్ మహానగర పాలక సంస్థ 22వ సర్కిల్ శేరిలింగంపల్లి నూతన జోనల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఉపేందర్ రెడ్డిని పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఎస్ ఈ శంకర్ నాయక్ తో కలిసి బుధవారం శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ... డివిజన్ పరిధిలోని ప్రధాన సమస్యలను నూతన జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి తెలియజేయడం జరిగింది. ఇటీవల నూతన పైప్ లైన్ కొరకు పటాన్ చెరు డివిజన్ పరిధిలో ఎంజి రోడ్డు, గాంధీ థీమ్ పార్క్ నుండి చైతన్య నగర్ కాలనీలోని రైస్ మిల్ వరకు, పోలీస్ స్టేషన్ మార్కెట్ రోడ్డు నుండి రిలయన్స్ పెట్రోల్ బంక్ వరకు రోడ్లు త్రవ్వివేయడం వల్ల రోడ్లంతా గుంతల మయంగా మారి వర్షపు నీరు నిలిచి, పట్టణ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తక్షణమే నూతన రోడ్లు వేయించాలని, అలాగే పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జనాభా దృశ్య రహదారి విస్తరణ పనులు చేయవలసిన అవసరం ఉందన్నారు. పటాన్ చెరు డివిజన్ ఎక్కువ వైశాల్యం గల ప్రాంతమని ఇక్కడ అన్ని రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రజలు నివసిస్తున్నట్లు, జనాభా ఎక్కువగా ఉంటుంది కాబట్టి స్థానిక ప్రజల మౌలిక సదుపాయాల కల్పన కొరకు తగినట్లుగా నిధుల మంజూరు చేయ చేయవలసి ఉంటుందన్నారు. జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, వారం రోజుల లోపు స్వయంగా వచ్చి పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ప్రాంతాలను సందర్శించనున్నట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# మాదక ద్రవ్యాలకు వ్యతిరేక దినోత్సవం.

ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర నుండి రాందాస్ చౌరస్తా వరకు. ర్యాలీ నిర్వహణ పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






అంతర్జాతీయం మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మెదక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర నుండి రాందాస్ చౌరస్తా వరకు. ర్యాలీ నిర్వహణ జిల్లా జడ్జి,చైర్ పర్సన్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ లక్ష్మి శారద, సిహెచ్ జితేందర్ సెక్రెటరీ సీనియర్ సివిల్ జడ్జి ,జిల్లా ఎస్పీ,బాలస్వామి,అడిషనల్ ఎస్పీ మహేందర్,జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ,జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మజీ,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాష్ చంద్ర గౌడ్, జిల్లా అధికారులు,వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, బాల బాలికలు,తోచేపట్టిన ర్యాలీను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా రాందాస్ చౌరస్తాలోమానవహారం నిర్వహించి డ్రగ్ దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు.మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సంతకాలు సేకరణ నిర్వహించడం జరిగింది.అనంతరం మెదక్ పట్టణంలో గీతా హై స్కూల్ నందు మాదకద్రవ్యాల నిర్మూలన వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సాక్ష్యం స్పష్టంగా ఉంది... నివారణ పెట్టుబడి అనే అంశం పై జరిగిన సమావేశంలో ప్రసంగించిన కలెక్టర్. జిల్లా జడ్జి,చైర్ పర్సన్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ శ్రీమతి లక్ష్మి శారద, సిహెచ్ జితేందర్ సెక్రెటరీ సీనియర్ సివిల్ జడ్జి ,జిల్లా ఎస్పీ,బాలస్వామి, అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలన వ్యతిరేక దినోత్సవ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

# ఆస్తికోసం స్వంత తమ్ముడిని తల్లిని చంపిన హంతకుడిగా చిత్రించే యత్నం

● పథకం ప్రకారమే నా భర్తను పెళ్ళికి ముందునుండే మద్యానికి , బానిసను చేశారు ● వైద్యం కోసమంటూ నా భర్తని వేరే చోట పెట్టి, లక్షల్లో తల్లి ఖాతా నుండి నగదు బదిలీ ● ఇదేమిటని ప్రశ్నిస్తే అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో పెట్టించి కొట్టించారు ● వారిచ్చిన ఫిర్యాదును స్వీకరించిన ఆల్వాల్ పోలీసులు మా ఫిర్యాదు తీసుకోవడం లేదు ● మా అత్తగారు ఎలా మరణించారన్నది మాకు తెలియాలి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : డబ్బు, మమతా నురాగాలకు, సంబంధం బాంధవ్యాలను తుడి చిపెడుతుంది, స్నేహాన్ని విడదీస్తుంది. ప్రాణాలను హరిస్తుంది అన్నదానికి ఉదాహరణ ఆల్వాల్ లో చోటుచేసుకుంది. ఆధునిక వాగ్గేయకారుడు, అందేశ్రీ తన పాటలో 'మాయమై పోతున్నదమ్మా మనిషన్నవాడు- -మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు. అనిరాసుకోవడం లో తప్పేమి లేదు. పేరు ప్రఖ్యాతులకోసం, డబ్బు సంపాదనే ధ్యేయంగా మానవతా విలువలకు తిలోదకాలిచ్చి మనిషి నేటి సమాజం లో మృా ఎగంగా మారుతున్నాడు. అందుకోసం ఆల్వాల్ ఓ సోదరి, సోదరుడికి చేసినా మోసం. ఆల్వాల్ లో ఫ్లాట్. నంబర్ 302, లవ్ దలే అపార్ట్మెంట్, బోయినపల్లి, ఆల్వాల్ పి. ఎస్. పరిధిలో జరిగిన ఉదంతం. భాధితులు వెంగల సాయి సుశాంత్, భార్య వెంగలసాయి శాంతి పోలీసులు మాకు న్యాయం చెయ్యడం లేదంటూ ఆల్వాల్ ప్రెస్ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాను సంప్రదిబచి న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు ఆల్వాల్ ఓరీస్ క్లబ్ లో మీడియా సమావేశంలో పూర్తి వివరాలను వెల్లడించారు. వివరాలు, ఆల్వాల్ లో ఓ కుటుంబం. ఆ కుటుంబం లో ఓ తల్లి,( భర్త మరణించారు.), ఆమెకు ఆడ, మగ ఇద్దరు సంతానం. అమ్మాయి పేరు భువనేశ్వరి, కుమారుడు సుశాంత్ ఇద్దరికీ వివాహం జరిగింది. కాగా ఆస్తి పరంగా ఉన్న కుటుంభం కావడం తో డబ్బు లావాదేవులు సుశాంత్ అక్క పెద్దది కావడం, సుశాంత్ బాల్యం నుండే మంద బుద్ధి కావడం వల్ల ఆవిడే చూస్తుండేది. ఈ మధ్య వారికి ఆస్తి, డబ్బు వ్యవహారాల్లో గొడవలు ప్రారంభం అయ్యాయి. సుశాంత్ పెళ్ళికి ముందు మధ్యానికి బానిస అయ్యాడని, అందుకు అవసరమైనప్పుడల్లా డబ్బులు ఇచ్చి సుశాంత్ కు సోదరి, సోదరి భర్త ఏ. కృాఎష్ణ ఇద్దరు కలసి ఓ పథకం ప్రకారం మధ్యానికి బానిసగా మార్చారని, నా భర్త కు పెళ్ళికి ముందు ఈ కారణం చేతనే ఎవ్వరు అమ్మాయిని ఇవ్వక పోవడం తో సుశాంత్ తల్లి ఏ కలమైన పరవాలేదని తిరుగుతున్నా సమయం లో వేరే కులానికి చెందిన నాతో వివాహం జరిపించారు. ఇది ససేమిరా మా ఆడపడుచు భువనేశ్వరి అలియాస్ ఏ. శిల్ప కు ఇష్టం లేదు. నాభర్త 10 తరగతి వరకే చదువుకొని ఉండటం వల్ల అన్ని వ్యవహారాలను తానే చూస్తుందని, ఈ క్రమంలో నా భర్తను మద్యం నుండి దూరం చేసేందుకని కొన్ని నెలల పాటు వేరే చోట పెట్టడం జరిగిందని,. ఆదే అదనుగా మా అత్తగారి ఖాతా నుండి వారి ఖాతా లోకి పెద్దమొత్తం లో డబ్బును బదిలీచేయించుకున్నారని తెలిసి ఇదేమిటని అడిగితె స్థానిక పోలీస్ స్టేషన్ కు పిలిపించి తన భర్త ను కొట్టించారన్నారు. అనుకోకుండా మా అత్తగారి ఆరోగ్యం బాగాలేనందున ఆమెను చికిత్స చేయిస్తూ మా ఆడపడుచు చూసుకుంటన్నదని వివరించారు. ఆకస్మాత్తుగా మా అత్తగారు మరణించారు. దానితో మా అత్తగారిని నా భర్త అంటే, ఆమె అనగా మృా ఎతురాలి స్వంత కొడుకే చంపాడని ఆల్వాల్ పోలీస్ స్టేషన్ లో మా ఆడపడుచు, ఆమె భర్త కేసుపెట్టారాని తెలిసి , ఈ వ్యవహారం లో మేము పిర్యాదు ఇస్తే తీసుకోవడానికి పోలీసులు తిరస్కరించారన్నారు. ఈ క్రమం లోనే మేము ఆల్వాల్ ప్రెస్ మిత్రులను ఆశ్రయించి మాకు న్యాయం చేయాలని కోరడం జరిగింది అని తెలిపారు. ఈ మేరకు ఆల్వాల్ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ ఏర్పారచి పూర్తి వివరాలను వారి ముందుంచామన్నారు. మాకు ఈ విషయం లో పూర్తి స్థాయిలో విచారణ జరిపి, న్యాయం చేయాలని, మా అత్తగారు ఎలాచనిపోయారో తెలుపాంలని,నా భర్త ఓయ్ పెట్టిన కేసులు ఏమిటి,పోస్టుమాత్రం జరిపినవుడు ఉన్న సి. సి. వుటేజ్ లు, డబ్బు లావాదేవిలకు సంబంధించిన పూర్తి ఆధారాలు మాకు చూపాలని కోరుతున్నామన్నారు. నా భర్త ఓ ప్రయివేట్ ఉద్యోగి అని, నేను వర్కంగ్ ఉమెన్ గా పని చేస్తూ నెలల పాపను చూసుకుంటున్నామని తెలిపారు. మా అత్తగారు మరణించాగా పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆసువత్రి కీ తరలించాగా, మరియట దేహాన్ని ఆమె స్వంతకుమారుడు అయిన సుశాంత్ కు ఇవ్వకుండా, మా ఆడపడుచు, ఆమె భర్త కృాఎష్ణ పోలీసుల సాయంటి అడ్డుకివడం జరిగిందని, చాలా పోరాటం చేసి తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందన్నారని వివరించారు.

# ఆఫ్రికాను అత్యధిక ప్రాధాన్యతగా పునరుద్ఘాటించిన భారత్: డాక్టర్ ఎస్. జైశంకర్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : న్యూ ఢిల్లీలో జరిగిన ఆఫ్రికా దినోత్సవ వేడుకల్లో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ మాట్లాడుతూ ఆఫ్రికాతో భారతదేశం యొక్క లోతైన సంబంధాలను నొక్కిచెప్పారు. గణనీయమైన దౌత్య విస్తరణలు, అభివృాఎద్ధి కార్యక్రమాలను హైలైట్ చేశారు. జైశంకర్ ఆఫ్రికా పట్ల భారతదేశం యొక్క స్థిరమైన నిబద్ధతను నొక్కిచెప్పారు. భారతదేశం, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం, ఐదవ- అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, ఆఫ్రికాను సహజమైన, అనివార్య భాగస్వామిగా చూస్తుంది. ఈ కార్యక్రమంలో ప్రసంగించడంలో తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో తన మనోభావా లను పంచుకున్నాడు: నేటి న్యూ ఢిల్లీలో జరుగు తున్న ఆఫ్రికా దినోత్సవ వేడుకలు చాలా సంతోషాన్ని కలిగిస్తున్నాయి. ఆఫ్రికా మా మొదటి ప్రాధాన్యతగా ఉంటుంది. ద్వైపాక్షిక నిశ్చితార్థాలను హైలైట్ చేస్తూ, జైశంకర్ 33 ఆఫ్రికన్ దేశాలకు ఇ-వీసా సౌకర్యాలను పొడిగించడం, ఖండం అంతటా 16 కొత్త దౌత్య మిషన్ల ప్రారంభోత్సవంతో సహా ప్రజల-ప్రజల సంబంధాలను బలోపేతం చేయడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాలను ప్రస్తావించారు. ఈ విస్తరణ ఆఫ్రికాలో మొత్తం భారతీయ మిషన్ల సంఖ్యను 45కి తీసుకువస్తుంది, ఇది భారతదేశం యొక్క మెరుగైన దౌత్యపరమైన ఉనికిని నొక్కి చెబుతుంది. భారత్-ఆఫ్రికా టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ కార్యక్రమం కింద సామర్థ్యం పెంపుదలలో భారతదేశం పాత్రను నొక్కి చెబుతూ 'వసుధైవ కుటుంబం' (ప్రపంచం ఒక కుటుంబం)కు భారతదేశ నిబద్ధతను జైశంకర్ వునరుద్ఘాటించారు. గత దశాబ్దంలో, ఐటిఇసి భారతదేశంలోని వివిధ రంగాలలో సుమారు 40,000 మంది ఆఫ్రికన్ నివుణులకు శిక్షణనిచ్చిందని ఆయన పేర్కొన్నారు. అభివృాఎద్ధి కార్యక్రమాలకు సంబంధించి, 43 ఆఫ్రికన్ దేశాలలో 206 పూర్తయిన ప్రాజెక్టులు, రాయితీ క్రెడిట్ లైన్ల క్రింద 12.37 బిలియన్ డాలర్ల విలువైన కొనసాగుతున్న ప్రాజెక్టులతో భారతదేశం యొక్క విస్తృాఎతమైన సహకారాన్ని జైశంకర్ హైలైట్ చేశారు. ఈ కార్యక్రమాలు భారతదేశం, ఆఫ్రికాల మధ్య దీర్ఘకాల, పరస్పర ప్రయోజనకరమైన భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ, రంగాలలో ఆఫ్రికన్ దేశాలతో లోతైన సహకారాన్ని పెంపొందించడానికి భారతదేశం యొక్క చురుకైన విధానం, అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయి.

# ఘనంగా ముగిసిన శ్రీ సిద్ధిబుద్ధి సమేత గణపతి స్వామి,,,శ్రీ సీతారామ వీరాంజనేయ స్వామి17 వార్షిక బ్రహ్మోత్సవాలు



చార్మినార్, మేజర్ న్యూస్: దూద్ బౌలి శ్రీ సిద్ధిబుద్ధి సమేత గణపతి స్వామి మరియు శ్రీ సీతారామ వీరాంజనేయ స్వామి17 వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. వంశపార్యం పర్య ధర్మకర్త శ్రీ మహేశ్వరం శ్రీనివాస చారి ఆధ్వర్యంలో జరిగిన ఈ బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవాలయ ప్రధాన అర్చకులు వీరయ్య శర్మ ధార్మిక సలహాదారులు చెల్లా మల్లికార్జున శర్మ చేఉదయం మంటపారాధన నిత్య హోమం యాగశాల బలిహరణ మహా పూర్ణాహుతి పల్లకి ఊరేగింపు సేవ తదిత కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మజిలీస్ పార్టీ ఘరానాపూల్ కార్పొరేటర్ సున్నం రాజమోహన్ తోపాటు ఆయా దేవాలయాల ప్రతినిధులు అభిషేక రాజ్ సక్సేన, ఆంజనేయులు ముదిరాజ్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు వారిని సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు జ్ఞానేశ్వర చారి వెంకటాచల ముదిరాజ్, వలబోజు శ్రీనివాస చారి, శశిర జైస్వాల్ జుగ్రాజ్ ప్రసాద్ లతోపాటు ఆలయ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 'సుఖమంచి'కి తంగిరాల పురస్కారం

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః సుఖమంచి కోటేశ్వరరావు 25వ తంగిరాల క్రిష్ణప్రసాద్ స్మారక రంగస్థల పురస్కారం ప్రదానం చేయనున్నట్లు తంగిరాల ట్రస్టు ఛైర్మెన్ కవి తంగిరాల చక్రవర్తి ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. ఈ పురస్కారాన్ని జూలై 21న విజయవాడలో ప్రదానం చేయనున్నారు. వడ్డేశోభనాధీశ్వరరావు (ఎక్స్ ఎంపీ) ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో 25మంది సాహితీవేత్తలకు , కళాకారులకు సత్కారం ఉంటుందని తంగిరాల పేర్కొన్నారు. ఈ సభలో తంగిరాల చక్రవర్తి , చింతావెంకటేశ్వర్లు , చలపాక ప్రకాశ్, నారాయణరావు తదితరలు పాల్గొంటారు. ' సుఖమంచి' నాటకాలు రాసారు, నాటకాలు వేసారు. సినిమాలకు సంభాషణలు రాసారు. సినిమాలు తీస్తున్నాడని 'తంగిరాల। తెలిపారు ఆంధ్రాయూనివర్సిటీలో డబుల్ పీజీ చేసారని, వామపక్ష ఉద్యమాల్లో పాల్గొన్నారని తంగిరాల తెలిపారు.



కాప్రా ,మేజర్ న్యూస్.. ఇసిఐఎల్ కాప్రా వరుణ్ ఎన్ క్లివ్ లో సింగరేణి రిటైర్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం అధ్యక్షులు దండంరాజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి బుపెల్లి బానయ్య,ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి సింగరేణి యాజమాన్యంకు, కార్మిక సంఘ నాయకులకు పలు సార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికి ఎటు వంటి ఫలితం దక్కడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. అందుకే సింగరేణి విశ్రాంత ఉద్యోగులను సీనియర్ సిటిజన్లుగా గుర్తించి వారికి తగిన సౌకర్యాలు కల్పించాలని, వారికి తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయాలని,వృాఎధ్యాప్య ఆసరా పెన్షన్ వర్తింప జేయాలని, కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజు రామచందర్ రావు, ప్రధాన కార్యదర్శి బుపెల్లి బానయ్య,ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్,సంయుక్త కార్యదర్శి సామంతుల నర్సింగ్ రావు,సలహాదారులు టి. ఉమాకర్, కోశాధికారి ఎం. విజయ బాబు, మతంగి లింగయ్యవి. పార్థ సారథి, బి. రామచంద్ర రెడ్డి,ఎస్ ఎస్. వి. ప్రసాద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్. యువత మాదక ద్రవ్యాల భారిన పడకుండా బంగారు భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని చర్లపల్లి ఇన్స్పెక్టర్ రవీందర్ అన్నారు చర్లపల్లి పారిశ్రామిక వాడలో ధర్మసేవ ఆధ్వర్యంలో బుధవారం న్యూక్లియానిక్స్ కంపెనీ సిబ్బంది నిర్వహించిన డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీలో పాల్గొని సిబ్బందితో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఎస్సై ఖలీల్ ధర్మ సేవ కో ఆర్డినేటర్లు ఉమా గుప్త వి. నరేష్,మనోహర్ రావ్ రాములు సౌజన్య సునీల్ నేవీన్, కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు

# నూతన విద్యా విధానంపై అంగన్వాడి టీచర్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు



కొంపల్లి మేజర్ న్యూస్ : నూతన విద్యా విధానంతో అంగన్వాడి కేంద్రాలలోని ప్రీ స్కూల్ విద్యార్థులకు పూర్వ ప్రాథమిక విద్యను ఏ విధంగా అందించాలి అని ప్రాథమిక అంశంపై మంగళవారం బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ - 3 సెంటర్లో మూడు రోజులుగా 24, 25, 26 రోజుల్లో శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్ (ఐసీడీఎస్) ఆధ్వర్యంలో దుండిగల్, బాచుపల్లి సెక్టార్స్ లలో అంగన్వాడీ టీచర్లు 40 మందికి నూతన విద్యా విధానంపై మూడు రోజులుగా డిడబ్ల్యుఓ, సిడిపిఓలు ఉదయశ్రీ, శారద, సూపర్వైజర్ రేణుకలు శిక్షణ తరగతులు నిర్వహించారు. మూస విధానంతో కొనసాగే బోధనకు స్వస్తి పలుకుతూ చిన్నారుల్లో ఆలోచనలు రేకెత్తిస్తూ, మేధోశక్తిని పెంచేందుకు ప్రీ స్కూల్ విద్యను ఐసీడీఎస్ అమలు చేస్తుంది.

# మారకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత

- డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం.
- డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం





చేర్యాల , మేజర్ న్యూస్ : మారకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం రోజున హుస్నాబాద్ ఏసిపి సతీష్, ఆధ్వర్యంలో చేర్యాల పట్టణంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థిని విద్యార్థులచే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఉపన్యాసము, పెయింటింగ్, గెలుపొందిన విద్యార్థులకు ఫస్ట్, సెకండ్, థర్డ్, సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని కళాశాల పాఠశాల యాజమాన్యాలకు సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో మారకద్రవ్యాల విషయములో మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్ఐ దామోదర్, మద్దూర్ ఎస్ఐ యూనస్ అహ్మద్ అలీ, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది పోలీస్ సిబ్బంది వివిధ స్కూళ్లు కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా ప్లాంటేషన్ స్థల పరిశీలన



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ :వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా త్వరలో చేపట్టనున్న మెగా ప్లాంటేషన్ గురించి పెద్దశంకరంపేట శివారులోని స్థలాన్ని జిల్లా ప్లాంటేషన్ సూపర్వైజర్ శరత్, ఎంపీడీఓ రఫీఖ్ ఉన్నీసాలు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గ్రామాలలో వనమహోత్సవ కార్యక్రమం చేపట్టేందుకు గుంతలు తీసే పనులు చురుకుగా కొనసాగుతున్నాయని, వర్షాలు కురియగానే మొక్కలను నాటుతామని వారు తెలిపారు. నర్సరీలో మొక్కలు అందుబాటులో ఉన్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపిఓ నవాజుద్దిన్, టీఎలు రమేష్, సుభాష్ తదితరులున్నారు.

# మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత



మేజర్ న్యూస్,నంగునూర్:- మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యతని సిద్దిపేట రూరల్ సీఐ యం. శ్రీను తెలిపారు. మారకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులచే ప్రతిజ్ఞ, ర్యాలీ చేపట్టారు. సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను హాజరయ్యారు. మంగళవారం నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఫస్ట్, సెకండ్, థర్డ్ సర్టిఫికెట్లు అందజేశారు . అనంతరం నంగునూరు మండల కేంద్రంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్ పేట ఎస్సై యు.భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రామస్వామి గౌడ్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం : ఎస్సై పరశురాం





మిరుదొడ్డి,మేజర్ న్యూస్: మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రనీలో ఆయా పాఠశాలల విద్యార్థులచే పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం స్థానిక ఎస్సై పరశురాం అధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన వీదుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం పోలీసు స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులకు డ్రగ్స్ వలన కలిగే నష్టాలు దాని నివారణ మార్గాలు పైన అవగాహన కల్పించారు. ఖాళీగా ఉన్న సమయంలో నచ్చిన మంచి అలవాట్లను ఎంచుకోవాలన్నారు.ఏదో ఒక మంచి అలవాట్లతో బిజీ గా ఉంటే చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉంటామని సూచించారు.డ్రగ్స్ అమ్ముతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసు శాఖ టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలని అన్నారు.చెడు అలవాట్లకు బానిసైన వారి కుటుంబాల మహిళలు ఎంతో బాధపడుతున్నారని తెలిపారు.తల్లి దండ్రులు, గురువులు చెప్పిన మాటలను పాటిస్తూ సమాజంలో ఉత్తమ భావి భారత పౌరులుగా రాణించాలని అన్నారు.

# పేటలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్.



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బుధవారం పెద్ద శంకరంపేటలో ఏబీవీపీ ఆధ్వర్యంలో పలు విద్యాసంస్థల ను బంద్ చేయించారు.. .. ఈ సందర్భంగా ఏబివిపి నాయకులు మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పేట మండల ఏబివిపి నాయకులు దినేష్.. రాము.. అనిల్.. శేషు తదితరులు పాల్గొన్నారు..

# కానిస్టేబుల్ అన్నకు వెల్లువెత్తిన అభినందనలు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎగ్జామ్ రాయడానికి బుధవారం రోజున సిద్దిపేట పట్టణంలో ఉన్న వెరైటీస్ ఇంజనీరింగ్ సొల్యూషన్స్ కేంద్రం వద్దకు వచ్చిన వికలాంగుడైన ఒక వ్యక్తిని విష్ణు కానిస్టేబుల్ మరో వ్యక్తి సహాయంతో ఎగ్జామినేషన్ సెంటర్ లోపలికి తీసుకొని వెళ్లడం జరిగింది . ఓ వైపు విధి నిర్వహణ చేస్తూనే సాటి మనిషికి సహాయం చేసి, ఖాకీ వెనకాలో కరుణ, దయా హృదయనీ ఉందని నిరూపించుకున్న పోలీసు అన్నకు ప్రశంసలు వెల్లువెత్తాయి.ఎగ్జామ్ రాయడానికి వచ్చిన పలువురు విష్ణు కానిస్టేబుల్ ను అభినందించారు.

## ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి : అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేటలో మాదకద్రవ్యాల దుర్వినియోగం.. అక్రమ రవాణాపై పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో పేట ఎస్ఐ శంకర్.. కళాశాల ప్రిన్సిపాల్ అవినీష్ రెడ్డి.. పీజీ హెచ్ఎంలు వెంకటేశం విట్టల్.. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా టిఆర్ఎస్ వి కార్మిక నాయకుడు రవి సింగ్ జన్మదిన వేడుకలు



జిన్నారం మేజర్ న్యూస్:టిఆర్ ఎస్ వి రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం ఆయన కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకలకు ప్రముఖులు, కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఆయన కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు అండగా నిలిచి, వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నామని, కార్మికులకు ఏ కష్టం వచ్చినా వారి కోసం పనిచేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్మికులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేక దినోత్సవం

**విద్యార్థులకు అవగాహనా కార్యక్రమము మరియు ర్యాలీ**
**విద్యార్థులు మరియు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి.**
**వివిధ శాఖల సమన్వయము తో తెలంగాణా ప్రభుత్వమూ మిషన్ పరివర్తన కార్యక్రమం.**
**జిల్లా సంక్షేమ అధికారి కె.లలితా కుమారి,**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధ ; బుధవారం నాడు కలెక్టర్ కార్యాలయము, సంగారెడ్డి యందు మహిళా శిశు వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ వారి అధ్యక్షతన మరియు జిల్లా పొలిసు శాఖ వారి సంయుక్త నిర్వహణలో మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవము సందర్భముగా విద్యార్థులకు అవగాహనా కార్యక్రమము మరియు జిల్లా అధికారులు మరియు విద్యార్థులతో నిర్వహించడం జరిగింది. అవగాహనా ర్యాలి ఘనంగా ఈ కార్యక్రమములో కె.లలితా కుమారి, జిల్లా సంక్షేమ అధికారి ప్రారంభ ఉపన్యాసాన్ని చేస్తూ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా కు వ్యతిరేకంగా ఐక్యరాజ్య సమితి తీర్మానము మేరకు అంతర్జాతీయ దినోత్సవం 1989 నుండి ఏటా జూన్ 26 న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడుతుంది. విద్యార్థులు మరియు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహనా కల్పించుటకై వివిధ శాఖల సమన్వయము తో తెలంగాణా ప్రభుత్వమూ మిషన్ పరివర్తన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు గా తెలియజేసారు. సి.హెచ్. రుపేష్ జిల్లా సుపరింటెండెంట్ అఫ్ పోలీసు అధికారి వారు మాట్లాడుతూ విద్యార్థులు మరియు యువత మాదకద్రవ్యాలకు దురలవాట్లకు దూరంగా ఉండాలని దేశ భవిష్యత్తు యువత పైనే ఆధారపడి ఉన్నదని ఈ పోరాటంలో ప్రతి ఒక్క విద్యార్థి యునిఫాం లేని పోలీసులే నని అన్నారు. ఎవరైనా మాదకద్రవ్యాలను సివిస్తున్న లేదా విక్రయిస్తున్న హెల్ప్ లైన్ నెం.8712671111 ఫోన్ ద్వారా తెలియజేసి పొలిసు శాఖ వారికీ సహకరించాలని తెలియజేసారు. బి.చంద్ర శేఖర్ ఐ.ఏ.యస్. అడిషనల్ కలెక్టర్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ కలెక్టర్ ఆధ్వర్యంలో వివిధ శాఖ సమన్వయముతో సంగారెడ్డి జిల్లా మాదక ద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టేందుకు మరియు మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై చర్యలు తీసుకోని మాదక ద్రవ్య రహిత జిల్లా గా తయారు చేయుటకై కృషి చేస్తున్నామని తెలిపారు. శ్రీ రమేష్ గారు సెక్రటరి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి గారు మాట్లాడుతూ చైనాలో మొదటి నల్లమందు యుద్ధానికి ముందు జూన్ 25, 1839న ముగిసి గ్వాంగ్జాంగ్ లోని హుమెన్ నల్లమందు వ్యాపారాన్ని లిన్ జెక్సు కూల్చివేసిన జ్ఞాపకార్థం తేది: 17-26 జూన్ 1987 సంవత్సరములో మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాటం యొక్క ప్రాముఖ్యతను సూచించడానికి ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ వార్షిక దినోత్సవాన్ని జూన్ 26న నిర్వహించుటకు తీర్మానించడమైనది. మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా భారత ప్రభుత్వం నిషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము మిషన్ పరివర్తన పేరుతో రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహితంగా రూపొందించేందుకు విద్యర్థులు మరియు యువతకు అవగాహనా కార్యక్రమములు నిర్వహిస్తూ మాదకద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నారని తెలిపారు. మాదక ద్రవ్యాలను సేవించినా, విక్రయించినా లేదా వారికీ సహకరించినా నేరమే అవుతుందని తెలిపారు. యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్త గా ఉండాలని సూచించారు.ఇట్టి అవగాహనా కార్యక్రమము అనంతరము స్థానిక పాఠశాల మరియు కళాశాల ల విద్యార్థుల తో కలిసి నిర్వహించిన అవగాహనా ర్యాలి ని బి.చంద్ర శేఖర్ ఐ.ఏ.యస్. అడిషనల్ కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలి లో శ్రీ సి.హెచ్. రుపేష్ జిల్లా సుపరింటెన్డెంట్ అఫ్ పొలిసు అధికారి, బి.చంద్ర శేఖర్ ఐ.ఏ.యస్. అడిషనల్ కలెక్టర్ రమేష్ , సెక్రటరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి కే.లలిత కుమారి, జిల్లా సంక్షేమ అధికారి, మహిళా శిశు వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ నవీన్ చంద్ర, జిల్లా ప్రొహిబిషన్ - ఎక్సైజ్ అధికారి ఎ. యం. రాజారెడ్డి, చైర్ పర్సన్, సి.డబ్ల్యు.సి. కే. వెంకటేశం, సి.యం.వో , అనురాధ, ఎ.య.వో. . సుధాకర్, మెడికల్ అధికారి,నజీబ్ పాషా, అడిషనల్ ఎస్.పి. ప్రొహిబిషన్ - ఎక్సైజ్ శాఖ విష్ణు వర్ధన్ రెడ్డి, జిల్లా టొబాకో కంట్రోల్ అధికారి ఆర్ రత్నం, డి.సి.పి.వో కూన వేణు, జిల్లా ప్రెసిడెంట్, యూత్ అసోసియేషన్ మరియు మహిళా శిశు వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయికోడ్ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో మంగళవారం నాడు రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు డివిజన్ రైతులందరికీ రైతు భరోసా పథకం యొక్క అమలుపై రైతుల నుండి సలహాలు మరియు సూచనలను అడిగి తెలుసుకునే కార్యక్రమం నిర్వహించారు వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈయొక్క కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతు వేదికల ద్వారా దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి స్వయంగా మాట్లాడడం జరిగింది అదే విధంగా రైతు భరోసా పథకం కు సంబంధించి రైతుల నుండి పలు సలహాలు మరియు అభిప్రాయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది తదుపరి మంత్రి మాట్లాడుతూ రైతులందరూ కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రుణమాఫీ మరియు రైతు భరోసా పతకాలపై సమాలోచనలు చేస్తున్నామని తెలిపారు. అర్ధవంతమైన రైతు భరోసా అమలుకు సూత్రప్రాయంగా ముందడుగులు పడుతాయని చెప్పడం జరిగింది తదుపరి చిన్నారెడ్డి మాట్లాడుతూ ఇట్టి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ను విజయవంతం చేసి తమ అభిప్రాయాలు తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈయొక్క కార్యక్రమంలో రాయి కోడ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ మరియు మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ,మహేష్ చౌహాన్ మరియు అందరు వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

## సామాజిక సేవే బాధ్యత

**మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నం శెట్టి ఉదయ్ కుమార్**
**పారిశుద్ధ్య మహిళా కార్మికులకు చీరలు, పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ**



గుమ్మడిదల మేజర్ న్యూస్:గుమ్మడిదల మండల కేంద్రానికి చెందిన మైత్రి ఫౌండేషన్ చైర్మన్, బిజెపి జిల్లా యువజన నాయకుడు చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ గుమ్మడిదల గ్రామపంచాయతీ పారిశుద్ధ్య మహిళా కార్మికులకు తన జన్మదిన సందర్భంగా చీరలు పంపిణీ చేశారు. అనంతరం నల్లవల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పేద విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. జన్మదిన సందర్భంగా ఓ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం పట్ల ఉదయ్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు ఎంతో కొంత సామాజిక సేవ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ సభ్యులు రాము సాగర్ వినోద్ స్రవంత్ రెడ్డి శేఖర్ శివ దేవేందర్ ప్రసాద్ పారిశుద్ధ్య మహిళా కార్మికులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చిట్కుల్ పెద్దచెరువులో భారీ సంఖ్యలో చేపలు మృతి

**– చుట్టుపక్కల నుండి వచ్చే రసాయన పదార్థాలే కారణమా...**
**– శాంపిల్స్ ను సేకరించిన మత్స్య శాఖ అధికారులు – అధైర్య పడొద్దు... నేను అండగా ఉంటాను: నీలం మధు**



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; వంద ముదిరాజ్ కుటుంబాలు ఆ చెరువుపై, చెరువులో పెరిగే చేపలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. కొన్నేళ్ల నుంచి చేపలను అమ్ముకుంటూ బతుకుతున్న ఆ ముదిరాజ్ కుటుంబాల్లో ఉన్న ఫలంగా పిడుగు పడ్డట్టయింది. ఏమైందో ఏమో తెలియదు కానీ ఒక్కసారిగా చెరువులోని చేపలన్నీ చనిపోయి ఒడ్డుకు చేరుకున్నాయి. దీంతో ఆ ముదిరాజ్ లు తీవ్ర ఆవేదన చెందుతూ ప్రభుత్వమే మమ్మల్ని కాపాడాలని వేడుకుంటున్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామంలోని 230 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉన్న పెద్ద చెరువులో భారీ సంఖ్యలో చేపల మృతి చెందాయి. రెండు రోజుల క్రితం ఒక్కొక్క చేప చనిపోతూ రాగా బుధవారం ఉదయం టన్నుల కొద్ది చేపలు మృతి చెంది ఒడ్డుకు చేరాయి. ఇస్నాపూర్, చుట్టు పక్కల ప్రాంతాల నుంచి వచ్చే రసాయన వ్యర్థ పదార్థాలు చెరువులో కలవడం వల్లన, మరే ఇతర కారణాలతోనో చేపలు మృతి చెందాయో ముదిరాజ్ లకు అర్థం కావడం లేదు. మత్స్య శాఖ అధికారులు పెద్ద చెరువు వద్దకు చేరుకుని చేపల మృతికి గల కారణాలు తెలుసుకునేందుకు శాంపుల్స్ ను సేకరించారు. సుమారు 10 టన్నులకు పైగా చేపలు మృతి చెందడంతో కోటి రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు. ఈ చెరువుపైనే ఆధారపడి వంద ముదిరాజ్ కుటుంబాలు జీవిస్తున్నాయని, తమను ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకుంటున్నారు. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ... తాను అందుబాటులో లేనందున అక్కడికి వెళ్లలేకపోయాను. ఆయా శాఖల అధికారులతో మాట్లాడి నష్టపరిహారం అంచనా వేయాలని కోరినట్లు చెప్పారు. మత్స్య కార్మికులు ఎవరూ అధైర్య పడొద్దని, తాను అండగా ఉంటానని ఆయన భరోసా కల్పించారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 13మందిని తహసిల్దారు వద్ద బైండోవర్

మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని జాలపల్లి బైరాన్ పల్లి గ్రామాలలోని వాగుల నుండి ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న 13 మందిని బుధవారం దూల్మిట్ట తహసిల్దార్ శ్యామ్ ఎదుట మద్దూర్ పోలీసులు బైండోవర్ చేశారు. బైండ్ ఓవర్ అయిన వారిలో జాలపల్లికి చెందిన బందారం సాగర్, మెతుకు జగన్మోహన్ రెడ్డి, దాసరి రాకేష్, అల్లాడి రాజు, బైరాన్ పల్లికి చెందిన బండి బాలరాజు, నందన బోయిన రఘువర్ధన్, నాగెళ్ల గణేష్, నందన బోయిన నరేష్, పెరక సంపత్, బైరి స్వామి, పందగ కనకరాజు, బత్తిని రాజ్ కుమార్, పందగ సాంబరాజు,లు ఉన్నారు. వీరు మరోసారి ఈ అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే లక్ష రూపాయలు జరిమానా విధించనున్నట్లు తహసిల్దార్ శ్యామ్ తెలిపారు. అలాగే జాలపల్లి గ్రామంలో సీజ్ చేసిన 150 ట్రిప్పుల ఇసుకకు ఈనెల 27న వేలంపాట నిర్వహించనున్నట్లు మరొక ప్రకటనలో తెలిపారు.

# దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా

## కబ్జాదారులకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వ అధికారులు : బిజెపి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేస్తున్న కబ్జాదారులకు ప్రభుత్వ అధికారులు కొమ్ముకాస్తు న్నారని బిజెపి శ్రేణులు మండిపడుతున్నారు. సర్వే నెంబర్ 82 , నిజాంపేట్ లో 5 ఎకరం ప్రభుత్వ భూమి నిజాంపేట్ కార్పొరేషన్ అవసరాలకి సర్వే చేసి, నాలుగ ఎకరాలలో పార్క్ చేపట్టారు. కాగా ఎకరం స్థలం గతంలో పలుమార్లు కబ్జాకు గురైన ప్రతిసారి మున్సిపల్ రెవెన్యూ అధికారులు రక్షించారు. ఈసారి వేయి గజాలు కబ్జాపై మున్సిపల్ రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకుండా సహకరించడంపై బిజెపి నాయకులు అసహనం వ్యక్తం చేస్తూ మంగళవారం మున్సిపల్ రెవెన్యూ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిజాంపేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ గ్రామంలో సర్వే నంబర్ 82 ఐదు ఎకరాల స్థలం 2019 లోఎమ్మార్వో పంచనామ చేసి కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ కి భూమి స్వాధీనం చేయడం జరిగిందన్నారు. ఈ ఐదు ఎకరాల స్థలంలో దాదావు 4 ఎకరాల స్థలంలో పార్కుగా తీర్చిదిద్దడమే కాకుండా ఫెన్సింగ్ కూడా వేయడం జరిగిందన్నారు. ఈ ఫెన్సింగ్ లో కూడా దాదావు 300 గజాలు బయట వ్యక్తులు ఆక్రమించుకొని ఫెన్సింగ్ తొలగించి బోర్వెల్ కూడా వేయడం జరిగిందని తెలిపారు. ఈ 300 గజాల స్థలాన్ని ఇప్పటివరకు మున్సిపల్ అధికారులు వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయలేదని, భూమి స్వాధీనం చేసుకోలేదన్నారు. ఇటీవల కాలంలో మిగిలిన ఒక ఎకరం స్థలంలో మాదే స్థలం అంటూ అనుమతి లేకుండా ప్రభుత్వ స్థలంలో అక్రమంగా కబ్జా చేసి, సిమెంట్ ఫెన్సింగ్, చిన్న రూమ్ వేసుకొవడం జరిగిందన్నారు. మూడుసార్లు ఈ ప్రభుత్వ భూమిని కబ్జాకు ప్రయత్నించగా మున్సిపల్ , రెవెన్యూ అధికారులు కలిసి కూల్చి వేయడం జరిగిందన్నారు. పట్టు వదలను విక్రమార్కుడులాగా ప్రభుత్వ భూమిలో సిమెంట్ పోల్స్ పాతుకొని పెయింట్ కూడా వేసుకొని మళ్ళీ నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్న మున్సిపల్, రెవెన్యూ




అధికారులు చర్యలు తీసుకోకుండా, కబ్జాదారులకి సహకరిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వ భూమి కబ్జాదారుడుపై పోలీస్ కేసు నమోదు చేసి, ప్రభుత్వ భూమిని రక్షించి, ప్రజా అవసరాలకు వినియోగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి గొల్ల కృాఎష్ణ ,రాష్ట్ర మైనార్టీ మోర్చా మహిళా ప్రముఖ అమలేశ్వరి, సెక్రటరీ అరుణ్ రావు, ఓబిసి మూడు చేప ప్రధాన కార్యదర్శి ముఖేష్, సీనియర్ నాయకులు పద్మ ప్రసాద్, కౌసల్య కాలనీ ప్రదీప్, మల్లంపేట్ ఆంజనేయులు, సోను, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్ఎల్ఏ, మేడిపల్లిని పరామర్శించిన మాజీ మంత్రి కెటిఆర్ బిఆర్ఎస్ ఎమ్ఎల్ఏలు





ఆల్వాల్ మేజర్ న్యూస్ : ఇటీవల కరీంనగర్, చొప్పదండి నియోజకవర్గ శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ను బుధవారం ఆయన నివాసం లో స్థానిక ఆల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల విజయం శాంతి శ్రీనివాస్ రెడ్డి తో కలసి బి. ఆర్. ఎస్. వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు,ఎమ్. ఎల్. సి., శాంబీ పూర్ రాజు, పాడి కౌశిక్ రెడ్డి, వివేక్, బాల్క సుమన్ లు పరామర్శించారు. రూపాదేవి ఆత్మ హత్య చేసుకోవడం చాలా భాధాకరమణి, మీ అన్యోన్య దాంపత్య జీవితానికి తీపిగుర్తులుగా మిగిలిన మీ ఇద్దరు పిల్లలు భవిష్యత్తుకోసం మీరు మనో ధైర్యాన్ని కూడగట్టుకొని ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా రూపాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లార్పించారు. చిన్నారులను దగ్గరకు తీసుకోని ఆశీస్సులను అందించారు.

## వైఆర్జీ కేర్ సునీతి సోలమన్ మెమోరియల్ సింపోజియం ప్రకటన



హైదరాబాద్, మేజర్‌న్యూస్: వైఆర్ గైతోండే మెడికల్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (వైఆర్‌జిఎంఈఆర్ఎఫ్) యొక్క యూనిట్ అయిన వైఆర్ జీకేర్ సునీతి సోలమన్ మెమోరియల్ సింపోజియంను నిర్వహించనున్నట్టు వైఆర్‌జిఎంఈఆర్ఎఫ్ మేనేజింగ్ ట్రస్టీ సునీల్ సుహాస్ సోలమన్ ప్రకటించారు. ఈ సింపోజియం పద్మశ్రీ డాక్టర్ సునీతి సోలమన్, వైఆర్‌జిఎంఈఆర్ఎఫ్ వ్యవస్థాపక ధర్మకర్త ఆరోగ్య సంరక్షణకు ఆమె చేసిన సేవలకు స్మారక చిహ్నంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఈవెంట్ విశిష్ట అతిథులు, సహకారులు, కమ్యూనిటీ నాయకులు ఆరోగ్య సంరక్షణ నిపుణులు, ఆమె జీవితాన్ని జరుపుకోవడానికి ప్రజారోగ్య పరిశోధనలో ప్రస్తుత పురోగతుల గురించి ఈ సమావేశంలో చర్చిస్తారన్నారు. సునీతి సోలమన్ మెమోరియల్ సింపోజియంలో జాన్స్ హాప్‌కిన్స్ యూనివర్శిటీ (జెహెచ్‌యు)లోని స్కూల్ ఆఫ్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ గ్రెగొరీ లూకాస్, గుప్తా–క్లిన్స్‌కీ ఇండియా ఇనిస్టిట్యూట్ కో–చైర్ డాక్టర్ అమిత గుప్తా ప్రజెంటేషన్‌ను ప్రదర్శిస్తారన్నారు. భారతదేశానికి ఇనిస్టిట్యూట్ యొక్క నిబద్ధత. దీని తర్వాత కోవిడ్–19 నుండి పాఠాలపై ప్యానెల్ చర్చ జరుగుతుంది, ఇక్కడ జెహెచ్‌యూ, అబాట్ లాబొరేటరీల నిపుణులు, క్లినికల్ ప్రోటోకాల్స్‌ను స్థాపించడం, సామాజికంగా దూరమైన ప్రపంచంలో పరిశోధనలు చేయడం భవిష్యత్తులో వచ్చే అంటువ్యాధులకు సంబంధించిన డయాగ్నోస్టిక్‌లను అభివృద్ధి చేయడం వంటి కీలకమైన అంశాలను కవర్ చేస్తారని తెలిపారు. మరింత సమాచారం కోసం, దయచేసి డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ వై ఆర్ జీ కేర్ డాట్ ఓఆర్‌జిని సందర్శించాల్సిందిగా కోరారు.

## సుధాకొలచన అక్షర చినుకులు 'నేను ఏమవను?।



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః 'సుధ'కొలచన రాసిన తాజా కవిత్వం 'నేను ఏమవను?'లో 54 కవితలు ఉన్నాయి.ప్లాస్టిక్ భూత ంపై సుధ ఘాటుగా స్పందించింది.తెలివి తెచ్చుకోకపోతే గల్లంతైతవ్ అని హెచ్చరిస్తుంది(పే29).ఆడపిల్ల జీవితాంతం చేసే త్యాగాలను ఆమె కవిత్వీకరించారు. మరోచరిత్రను లిఖించాలని, ఎవరికోసమే కాకుండా 'నీకోసమే నువ్వు' అని ఆడపిల్లలకు ఆమె ధైర్యాన్ని స్తుంది.(పే46).'వెళ్ళేప్పుడు అన్నీ వదలక తప్పదు అందరినీ కలుపుకుని నడువు'అని అంద రికి హితవు చెబుతుంది కవయిత్రి. భ్రూణహ త్యలపై కవయిత్రి తీవ్ర ఆవేదన పడ్తుంది.'అంతరించిపోతున్న జీవాల జాబితాలోకి చేర్చకండి ..నన్ను పుట్టనివ్వండి'అని శిశువు పడే రోదనను ఆమె కవిత్వం చేసారు.(పే90).'నా హృదయాకాశపు భావ మేఘాల నుండి జాలు వారు అక్షర చినుకులు..మురిపించే మైమరిపించే కవిత్వం అమరం! అంటుంది కవ యిత్రి.' (పే115).ఈ కవిత్వాన్ని సుధ తన తల్లిదండ్రులు బి.అన్నపూర్ణ, లక్ష్మణశాస్త్రిలకు అంకితమిచ్చారు. ఈ కవిత్వం మనల్ని కదిలిస్తుందనడంలో సందేహం లేదు!

## ఘనంగా కటికరెడ్డి అరవింద్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, అభిమానులు, కార్యకర్తలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బీ.ఆర్.ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం బిఎన్‌రెడ్డినగర్‌లో బిఆర్ఎస్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన వేడుకల కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్‌తో నాయకులతో పాటు అభిమానులు, మిత్రులు పాల్గొని అరవింద్‌రెడ్డిని గజమాలలతో సత్కరించి పుట్టిన రోజు శుబాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ మహిళా నాయకులు నిర్మలాదేవి, సువర్ణారెడ్డిల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళా కార్యకర్తలు అరవింద్‌రెడ్డికి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడుగా, డివిజన్ అధ్యక్షునిగా ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి సహకారంతో డివిజన్‌లోని కాలనీలలో కావాల్సిన మౌళిక సదుపాయలు కల్పనతో పాటు సమస్యలను పరిష్కరించిన అరవింద్‌రెడ్డి రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఈసందర్భంగా పలువురు నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## స్ఫూర్తి పురస్కారం



వసుంధర విజ్ఞాన వికాస మండలి' 31 వార్షికోత్సవం సందర్భంగా రమాదేవి కలకర్ణికి విద్యారంగంలో చేస్తున్న కృషికి స్ఫూర్తి పురస్కారాన్ని ప్రదానం చేసారు.

**–ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

## దోమల నివారణకు చర్యలు తీసుకోండి



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కాముని చెరువు, మైసమ్మ చెరువు, ముల్లకత్వ చెరువు ల్లో కలుషిత జలాల వలన పేరుకు పోయిన గుర్రపుడెక్క తో విపరీతమైన దోమల తో పగలు రాత్ర అనే తేడా లేకుండ వాటి బారిన పడి రోగాల పాలవుతున్న ఈ చెరువుల చుట్టుపక్కల ఉన్న 2572 కుటుంబాలు దాదావు 10 వేల పైచిలుకు జనాభా కలిగిన రెయిన్బో విస్టాస్ రాక్ గార్డెన్, 1290 కుటుంబాలు 4 వేల పైచిలుకు జనాభా, రెయిన్బో విస్టాస్ ఫేస్1 450 కుటుంబాలు దాదావు 2 వేల జనాభా మరియు చుట్టుపక్కల కాలనీలైన సేవాలాల్ నగర్, రాఘవేంద్రనగర్,కైత్లాపూర్, మైస్టిక్ హిల్స్,సఫ్దార్ నగర్, ఆంజనేయ నగర్, గాయత్రినగర్ కాలనీల దోమల సమస్య కు కైత్లాపూర్, సేవాలాల్ నగర్ మధ్య ఉన్న ఇరుకైన రోడ్డు విస్తరణ కు నోచుకోక తద్వార నిత్యం విపరీతమైన ట్రాఫిక్ సమస్య కు పరిష్కారం చూపమని స్థానిక శాసనసభ్యులు మాధవరం కృాఎష్ణరావు గారిని కలిసి వినతిపత్రం అందజేసిన రేయిన్బో విస్టాస్ అధ్యక్షులు బండి.మధుసూదనరెడ్డి,రామిడి.ప్రమోద్ రెడ్డి,టి.రామ్ కిరణ్,పూసపాటి తదితరులు

# అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం-అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం-అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ట్యాంక్‌బండ్ నెక్లెస్ రోడ్డులోని జలవిహార్‌లో అవేర్‌నెస్ కార్యక్రమంను తెలంగాణ యాంటీ-నార్కొటిక్స్ బ్యూరో (టిజిఎన్‌ఎబి) ఆధ్వర్యంలో పెద్ద ఏత్తున నిర్వహించారు. ఈ అవేర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విచ్చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియాను పూర్తిగా అంతంచేసి,రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడం తమ ప్రభుత్వ కర్తవ్యమని ఆయన చెప్పారు. యువత డ్రగ్స్ మహామ్మారీ బారిన పడకుండ ఉండేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఉధ్యమించవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. డబ్బు సంపాదనకోసం కొందరు దుర్మార్గులు యువతను తప్పుదారిపట్టించి, డ్రగ్స్‌కు బానిసలుగా మార్చివేసేందుకు కుట్ర పన్నుతున్నారని,వారి కుట్రలను అంతంచేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరోను ఏర్పాటు చేసిందని,దీనికి డి.జి.పి.గా సందీప్ శాండిల్యను నియమించి,ఆయనకు పూర్తి అధికారాలు ఇచ్చామన్నారు. దేశానికి యువత పట్టుగొమ్మఅని,యువత డ్రగ్స్ బారినపడితే,సమాజాభివృద్ధికే మాయనిమచ్చన్నారు. డ్రగ్స్ మాఫియాను పట్టుకోడానికి మన పోలీసు యంత్రాంగం చాలా బలమైనది,అతి తెలివైనదిఅని,ఉందని, గ్రామాల్లో గంజాయిని పండించే వారి గురించి, స్థానిక గ్రామస్థుల చేతనే పూర్తి వివరాలను సేకరించాలని,అందుకు ప్రతి గ్రామంలో మాదక ద్రవ్యాల నిరోధక కమిటీలను ఏర్పాటుచేసి,ఆ కమిటీ ఆయా గ్రామాల్లో ఏవరెవరు ఏలాంటి పంటలను పండిస్తున్నారో,సత్వరమే పూర్తి సమాచారాన్ని తెలుసుకోడానికి ఎంతో వీలుకలుగుతుందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీటం వేస్తుందని,యువత విద్యాలో బాగా రాణించి, ప్రపంచాన్ని శాసించేస్థాయికి ఏదగాలన్నారు. నేటి యువత మంచివారి సాన్నిహిత్యాన్ని పెంచుకోవాలితప్పా,జల్సాగా తిరుగుతూ డ్రగ్స్‌కు బానిసలైన వారితో చాలా దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలను అమ్మేవారు, రవాణా చేసే శక్తులమీద ఉక్కు పాదం మోపుతామని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్‌ను పూర్తిగా అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేకంగా యాంటీ నార్కోటిక్స్ విభాగాన్ని ఏర్పాటుచేసి,డ్రగ్స్‌ను అంతంచేసేందుకు కంకణం కట్టుకుందన్నారు. యువత డ్రగ్స్ బారిన పడి తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దన్నారు. రాష్ట్ర డి.జి.పి. రవి గుప్తా మాట్లాడుతూ రాష్ట్రంలో డ్రగ్స్ రవాణా,అమ్మకాలపై తమ పోలీసులు గట్టీ నిఘా ఉంచారని,ఏవరైనా వీటిని రవాణా చేసిన, అమ్మిన వారిమీద కఠినంగా వ్యవహారిస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో డ్రగ్స్ మహామ్మారిని పూర్తిగా పారద్రోలేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందని,అందుకు తమ పోలీసు యంత్రాంగంకూడ గట్టీ నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ప్రసంగిస్తూ నగరంలో డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం మోపుతున్నట్లు,యువత డ్రగ్స్ బారినుంచి విముక్తి పొందేందుకు తమ పోలీసు యంత్రాంగం పూర్తి దృష్టిని కేంద్రీకరించమేగాక,వారి కుటుంబీలనుకూడ పిలిపించి తగిన కౌన్సిలింగ్ ప్రక్రియను చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నార్కొటిక్స్ బ్యూరో డి.జి.పి. సందీప్ శాండీల్య,అదనపు డి.జి.పి. రైల్వేలు ఎం.ఎం. భగవత్,నగర అదనపు కమీషనర్ సంజయ్‌కుమార్ జైన్,డి.సి.ఎ.,డి.జి.పి. కమలాసన్‌రెడ్డి,పి.అండ్ ఎల్. ఐ.జి. ఎం. రమేష్‌రెడ్డి,రాచకొండ కమీషనరేట్ కమీషనర్ తరుణ్ జోషితోపాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు, నార్కొటిక్స్ విభాగం అధికారులు షూటర్ ఇషా సింగ్, సింగర్ అంజనా సౌమ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫైన్ ఆర్ట్సుకు చెందిన 3,500 మంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొని,డ్రగ్స్ మహామ్మారికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రారంభంలో యాంటి నార్కొటిక్స్ డ్రగ్స్‌పై ప్రత్యేకంగా రూపొందిన "రామచక్కనే కొడుక"అనే పాటను అంజనా సౌమ్య పాడగా, ఈ పాటను భాస్కర్ రచించారు. ఈ పాటకు ముఖ్య అతిథులనుంచి, విద్యార్థులనుంచి విశేష స్పందన వచ్చింది.

# టిఎన్‌జిఓ-టిజిఓల ఆధ్వర్యంలో తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసి సన్నాహాక సమావేశం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః నాంపల్లిలోని టి.ఎన్.జి.ఓ.యూనియన్ కేంద్ర సంఘం కార్యాలయంలో టి.ఎన్.జ.ఓ. రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,టి.జి.ఓ.రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ ఎంప్లాయిస్ జే.ఏ.సి. సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సుమారు 40 సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల అధ్యక్షులు పాల్గొని ప్రసంగిస్తూ ఈ సంఘాలతోపాటు తెలంగాణ ఎంప్లాయిస్ జే.ఏ.సి.లో భాగసామ్యులు కావడానికి మిగతా సంఘాలనుకూడా ఆహ్వానించాలని సూచించడం జరిగిందని యూనియన్ నేతలు సూచించారు. ఈ సమావేశంలో ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక పెన్షనర్ల సమస్యలను చర్చించి,ఈ క్రింది తీర్మానాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడానికి తెలంగాణ ఏంప్లాయిస్ జె.ఏ.సి. ఆమోదించడం జరిగిందన్నారు. 1. కాంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి,పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,2.ఉద్యోగుల చందాతో కూడిన ఆరోగ్య పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని,3. బకాయిపడ్డ కరువు బత్యం (డి.ఏ.)లను వెంటనే విడుదల చేయాలని,4. ఉద్యోగుల పెండింగ్ ప్రమోషన్లను వెంటనే ఇప్పించాలని,5.2018నుంచి రాష్ట్రంలో ఉద్యోగ బదిలీలు జరుగలేదని, కనుక ఉద్యోగ బదిలీలను చేట్టాలని,అసెంబ్లీ,పార్లమెంట్ ఏన్నికల్లో జరిగిన బదిలీలు వెనుకకు పంపిన తర్వాతనే, 6. గచ్చిబౌలి టీఏన్జీవో రెండో ఫెస్‌లో 101.02 ఏకరాల స్థలాన్ని సోసైటీకి యాజమాన్య హక్కులు కల్పించాలని,7.భాగ్యనగర్ టీ.ఏన్జీవోస్ హౌజింగ్ సోసైటీ రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలో సర్వే నెంబర్36,37,గోపన్‌పల్లి ఇండ్ల స్థలాలను బిటిఏన్జీవోస్‌కు కేటాయించడానికి ప్రభుత్వం ఏమో 1088/అసోసియేషన్ 2ఎల్2/2014 తేది 2-7-2014ను రద్దుచేసి అలాట్ చేయాలని,8. ఉద్యోగ,ఉపాధ్యాయ పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని,9.ఉద్యోగ,పెన్షనర్లకు ఆదాయ పన్ను పరిమితిని పెంచేటట్లు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, 10.రాష్ట్ర సచివాలయంలోకి హెచ్.ఓ.డి.లనుంచి 12.5శాతం కోటాను అమలుచేసి,ఉద్యోగులను పంపాలని,317 జి.వో.లోని లోపాలను సవరించి,పిఓ2018తో భవిష్యత్తు ఉద్యోగ నియమాకాలకు వర్తించినట్లు తగిన చర్యలు తీసుకోవాలని,పాత ఉద్యోగులకు పాత సీనియారిటీనే కొనసాగించాలని,12. మెరుగైన ఫిట్‌మెంట్‌తో పి.ఆర్.సి.ని వెంటనే అమలు చేయాలని,13.నూతన జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నూతన కేడర్స్ సంఖ్యను పాత జిల్లాలో ఉన్న విధంగా అదనపు కేడర్ సంఖ్యను మంజూరు చేయాలని,14. రంగారెడ్డి కలెక్టరేట్ ఉద్యోగులకు పూర్వపు విధంగా 24శాతం ఇంటి అద్దెను మంజూరు చేయాలని,15.ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర స్థాయిలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాలు నిర్వహించాలని,16.పాత పి.ఆర్.సి.లోని పెండింగ్ బిల్లులను చేసుకోడానికి గడువు 31-3-2023 వరకు పొడిగించి, 31-3-2026 వరకు చేసుకోడానికి ట్రెజరీ శాఖకు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తగిన ఉత్తర్వులను విడుదల చేయాలని,17.మెడికల్ రీయంబర్స్‌మెంట్ అనుమతిని31-3-2024నుంచి 31-3-2026వరకు పొడిగించాలని,18. రాష్ట్రంలో మెడికల్ ఇన్వాల్విడేషన్ కమిటీలను ఏర్పాటు చేసి కారుణ్య నియామకాలను చేపట్టాలని,19.రిటైర్డు ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోకూడదని, తద్వారా ప్రమోషన్లు రాక ఉద్యోగులకు ఇబ్బంది కలుగుతుందని,రీ అపాయింట్‌మెంట్ ఏక్స్‌టెన్షన్ ఆఫ్ సర్వీస్‌ను నిలిపివేయాలని,20.ఉద్యోగులమీద కక్ష సాధింపు చేస్తూ అక్రమ ఆస్తుల పేరిట అక్రమ కేసులను నమోదు వల్ల తీవ్ర మనస్థాపానికి ఉద్యోగులు గురిఅవుతున్నారని,21 .కాంట్రాక్స్, ఆవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరిని వెంటనే రెగ్యూలరైజ్ చేయా లంటూ సమావేశంలో ప్రత్యేకంగా తీర్మానంను ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగిందని టి.ఎన్.జి.ఓ. రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,టి.జి.ఓ. రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్‌రావులు తెలిపారు. ఈ సమావేశంలో జాక్ డా. మధుసూదన్‌రెడ్డి,డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు వి. లచ్చిరెడ్డి,డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ, ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు వంగా రవీందర్‌రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. గౌతంకుమార్,టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీ,టి.టి.యు. అధ్యక్షులు ఎం. మణిపాల్‌రెడ్డి,టి.జి.ఓ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ,తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. గంగాధర్, తెలంగాణ కాంటాక్టు, ఆవుట్ సోర్సింగ్ ఫౌండర్ ప్రెసిడెంట్ జె. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి నైపుణ్యంతో పనిచేసి సమర్థుడైన అధికారిగా పాటిల్ హేమంత్ కేశవ్ ఎంతో పేరు తెచ్చుకున్నారు

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః మంచి నైపుణ్యంతో,అందరిని సమన్వయం చేసుకుంటూ మంచి పనితీరుతో సమర్థుడైన అధికారిగా హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టరు పాటిల్ హేమంత్ కేశవ్ పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పాటిల్ హేమంత్ కేశవ్ ఏల్బీనగర్ జోనల్ కమీషనర్‌గా బదిలీపై వెళ్ళిన సందర్భంగా బుధవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆయనకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో జిల్లా కలెక్టరు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అసెంబ్లీ,పార్లమెంట్ ఏన్నికల్లో రిటర్నింగ్ అధికారిగా పనిచేసిన ఏకైక వ్యక్తి హేమంత్ కేశవ్ పాటిల్‌అని, నల్గొండ జిల్లా నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గం,సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారిగా పనిచేశారని ఆయన చెప్పారు. సూర్యాపేట అదనపు కలెక్టర్,జిల్లా కలెక్టర్‌గా సమర్థవంతంగా పనిచేశారని,పార్లమెంట్ ఏన్నికల సందర్భంగా హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరంర సికింద్రాబాద్ పార్లమెంట్ ఏన్నికల రిటర్నింగ్ అధికారిగా మంచి నైపుణ్యంతో ,అందరిని సమన్వయం చేసుకుంటూ అద్భుతంగా పనిచేసి అందరి మన్ననలను పొందారని ఆయన చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో,భూ ఆక్రమణల నివారించడంలో సమర్థవంతంగా పనిచేసి,మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పాటిల్ హేమంత్ కేశవ్‌ను శాలువావేసి,పూలబోకే అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాటిల్ హేమంత్ కేశవ్ మాట్లాడుతూ అందరి సహకారంతో ఏన్నికలను ఎంతో సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని, తనకు అన్ని విధాలుగా సహకరించిన వారందరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కదిరవన్,డి.ఆర్.ఓ. వెంకటాచారి,ఆర్డీవోలు మహిపాల్,దశరథ్ సింగ్,జిల్లా అధికారులు యాదయ్య,ఆశన్న,కోటాజీ,కలెక్టరేట్ ఏ.ఓ. సదానందం,రాములు జహీరుద్దీన్‌తోపాటు పలువురు తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 26) : రైతుల రుణమాఫీ పై రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపి ఒకే విడతలో రెండు లక్షల రుణాన్ని మాఫీ చేసి రైతులకు విముక్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి గట్టుఇప్పలపల్లి గ్రామంలో బుదవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైసయ్య, మాజీ ఉపసర్పంచులు కత్తి హరికిషన్ రెడ్డి, చంద్రమౌళి, సీనియర్ నాయకులు, రైతులు, బాపురెడ్డి, పాండు, భీమనపల్లి చంద్రయ్య, రఘుమా రెడ్డి, మోసయ్య, ప్రశాంత్ రెడ్డి, పరమేష్, నరహరి, ముత్యాలు, తిరుమల్ రెడ్డి, నాగయ్య, అంజయ్య, జంగయ్య, శివయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గులలో ఏబివిపి పాఠశాలల బంద్ విజయవంతం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 26): ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పన, సౌకర్యాల పెంపుతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లో అక్రమ ఫీజుల వసూళ్ళు, పాఠ్యపుస్తకాల విక్రయాన్ని అరికట్టడంలో ప్రభుత్వం ఉదాసీనతగా వ్యవహరిస్తుందని ఆరోపిస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్రకమిటి పిలుపుమేరకు బుధవారం మాడ్గుల మండలంలో ఏబివిపి పాఠశాలల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఏబివిపి మండల నాయకులు దండు కార్తీక్‌గౌడ్, బిజెవైఎం మండల మాజీ అధ్యక్షులు గౌని చంద్రశేఖర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో వివధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల విద్యాధికారి సర్దార్‌నాయక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి నాయకులు దార్ల రాకేష్, పవన్, గణేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దు

## మున్సిపాలిటీలో అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

బొల్లారం సిఐ గంగాధర్



జిన్నారం మేజర్ న్యూస్:యువత మాదక ద్రవ్యాలకు బానిసలు కావద్దని బొల్లారం సిఐ గంగాధర్ అన్నారు.బుధవారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని స్థానిక పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోడల్ కళాశాల విద్యార్థులతో పోలీసు అధికారులు సిబ్బంది ఉపాధ్యాయులు పలు వార్డులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఐ గంగాధర్ మాట్లాడుతూ... యువత మాదకద్రవ్యాల మత్తులో భవిష్యత్తును కోల్పోతున్నారని అన్నారు. దేశ సంపదగా భావించే యువత పార్టీల పేరుతో సరదాగా మత్తు పదార్థాలను సేవించి వాటికి బానిసలై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని, యువశక్తి ముందు ఏది సాటిరాదని యువత తలచుకుంటే ఉన్నత స్థానాల్లో ఉంటారని, కన్న తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలంటే ఉన్నత విద్య తో పాటు ఉన్నత ఆశయాలతో బ్రతకాలని అన్నారు. విద్యార్థులు యువత మాదకద్రవ్యాలను నిషేధించాలని కోరుతూ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్సై దశరథ్, ఏఎస్ఐ నారాయణ, పాఠశాల ప్రిన్సిపల్ బాలకృష్ణ, పోలీస్ శాఖ సిబ్బంది కళాశాల విద్యార్థులు స్థానికులు పాల్గొన్నారు.జిన్నారంలో...జిన్నారం మండల కేంద్ర సమీపంలోని గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పోలీసులు ర్యాలీ నిర్వహించి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ సుధీర్ కుమార్ మాట్లాడుతూ..యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్సై విజయ్ రావు, పోలీస్ శాఖ సిబ్బంది, ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




# భర్త ప్రోత్సాహంతో ప్రభుత్వ ఉద్యోగం



చేర్యాల ,మేజర్ న్యూస్ : భర్త ప్రోత్సాహం తల్లిదండ్రుల సహకారంతో ప్రభుత్వ ఉద్యోగం సాధించి యువతకు ఆదర్శంగా నిలిచింది ఓ యువతి మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన సరిత గౌడ్ పేదరికం ఆత్మవిశ్వాసం ముందు నిలువదని నిరూపించింది. అదే విధంగా ఉస్మానియా యూనివర్సిటీలోనే కెమిస్ట్రీ విభాగంలో పిహెచ్ డి చేస్తూనే సరిత గౌడ్ 2024లో వెలువడిన నోటిఫికేషన్‌లో ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(టీజీటీ)గా ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించింది.ఈ సందర్భంగా సరిత గౌడ్ మాట్లాడుతూ ..నిరుపేద కుటుంబంలో జన్మించి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తన విజయం వెనుక తన భర్త డాక్టర్‌బందారం వెంకటేశ్వర్లు గౌడ్, తల్లిదండ్రులు అనసూర్య సత్యనారాయణ గౌడ్ ల ప్రోత్సాహం.. అన్నదమ్ముల సహకారాన్ని మరువలేనన్నారు. ఈ మేరకు తమకు పూర్తి సహకారం అందించిన ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ లు కూతటి భాస్కర్, డాక్టర్ పి.మురళీధర్ రెడ్డి లు ఎంతో ప్రోత్సహించడం తోపాటు విలువైన సలహాలు, సూచనలు ఇచ్చారన్నారు. పేదరికాన్ని జయించి ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక కావడం అభినందనీయమని పలువురు గ్రామస్థులు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించడంతో సరిత గౌడ్ ను పలువురు ఘనంగా సన్మానించారు. పేదరికంలో జన్మించినప్పటికి ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం గొప్పవిషయమని తెలిపారు.

# మాదకద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టాలి

- విద్యార్థులతో భారీ ర్యాలీ
- విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై రఘుపతి



రాయపోల్, మేజర్ న్యూస్: సరైన మార్గదర్శకం లేకుండా తెలిసి తెలియని వయసులో నేటితరం యువత చెడు వ్యసనాలకు బానిసలై తమ తమ బంగారు భవిష్యత్తును శిధిలం చేసుకుంటున్న ఎన్నో సంఘటనలను నేటి సమాజంలో చూస్తున్నా అని రాయపోల్ ఎస్సై రఘుపతి అన్నారు.మాదకద్రవ్యాల సమస్య ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలను తాకి బహుముఖ సవాలును అందిస్తుంది. మాదకద్రవ్యాల వినియోగ రుగ్మతలతో పోరాడుతున్న వ్యక్తుల నుండి మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు వ్యవస్థీకృత నేరాల యొక్క పరిణామాలతో పోరాడుతున్న సంఘాల వరకు, మాదకద్రవ్యాల ప్రభావం చాలా విస్తృతమైనది మరియు సంక్లిష్టమైనది. ఈ సవాలును పరిష్కరించడానికి ప్రధానమైనది, నివారణ మరియు చికిత్సకు ప్రాధాన్యతనిచ్చే శాయ సాక్ష్యం-ఆధారిత విధానాన్ని అవలంబించడం అత్యవసరం ఉంది అని గ్రహించి డ్రగ్స్ అండ్ క్రైమ్‌పై ఐక్యరాజ్యసమితి కార్యాలయం ఈ సంవత్సరం థీమ్ అనే నినాదంతో మాదకద్రవ్యాల దుర్వినియోగం లేని ప్రపంచాన్ని సాధించడంలో చర్యలు మరియు సహకారాన్ని బలోపేతం చేసేందుకు, ప్రభావవంతమైన ఔషధ విధానాలు సైన్స్, పరిశోధన, మానవ హక్కుల పట్ల పూర్తి గౌరవం, కరుణ మరియు మాదకద్రవ్యాల వినియోగం యొక్క సామాజిక, ఆర్థిక మరియు ఆరోగ్యపరమైన చిక్కులపై లోతైన అవగాహన కలిగి ఉండాలని ఈ సంవత్సరం ప్రపంచ మాదకద్రవ్యాల దినోత్సవ ప్రచారం గుర్తించింది. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మరియు యువతీ యువకులు తో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మరియు రాయపోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కస్తూర్బా గాంధీ పాఠశాల వారి సహకారంతో మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా మరియు చెడు వ్యసనాలు మరియు వాటి పరిణామాలపై అవగాహన కల్పించే విధంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ పోలీస్ బృందానికి, రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు వారి బృందానికి, రాయపోల్ కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు వారి బృందానికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నిషేధిత గుట్కా విక్రయాలు చేపడితే ఉపేక్షించేది లేదు

## బొల్లారం సిఐ గంగాధర్, జ్యోతి నగర్ లో భారీగా నిషేధిత గుట్కా సంచులు స్వాధీనం



జిన్నారం మేజర్ న్యూస్:నిషేధిత గుట్కాను అక్రమంగా విక్రయాలు చేపడితే ఉపేక్షించేది లేదని బొల్లారం సిఐ గంగాధర్ హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతి నగర్ లో విశ్వసనీయ సమాచారం మేరకు దత్తు అనే వ్యాపారి షాపులో సీఐ గంగాధర ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేశారు.ఈ తనిఖీల్లో సుమారు 8 లక్షల విలువగల 20 సంచుల నిషేధిత గుట్కాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా సిఐ గంగాధర్



మాట్లాడుతూ.. నిషేధిత గుట్కా, పొగాకు, ఖైని, విక్రయాలు చేపడితే చూస్తూ ఊరుకోమన్నారు.గుట్కా విక్రయాలు చేస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని గుట్కా సంచులను స్టేషన్కు తరలించారు.అక్రమ నిషేధిత గుట్కా వ్యాపారాన్ని నిర్వహిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేశారు.ఈ దాడుల్లో ఎస్ ఐ దశరథ్, ఏఎస్ఐ నారాయణ, కానిస్టేబుల్ సంజు, పి. సి సంజు, హెడ్ కానిస్టేబుల్ మల్లేశం,చంద్రశేఖర్, సిబ్బంది స్వరూప, నాగేశ్వరరావు, అశోక్, జైపాల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిరొట్ట జీలుగా సాగుతో నేలలు సారవంతం

మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : పచ్చిరొట్ట జీలుగా సాగులతో నేలలు సారవంతమై అధిక దిగుబడులు సాధించవచ్చు అని మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో బూరెల రామకృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎండి సిద్దిక్ రైతు పొలంలో వేసిన జీలుగా పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో రామకృష్ణ మాట్లాడుతూ పచ్చిరొట్ట జీలుగు సాగు చేయడం వల్ల నేలలు సారవంతమై వేసిన పంటలు అధిక దిగుబడులు వస్తాయని అన్నారు. వాతావరణ భూమి కాలుష్యం కాకుండా భావితరాలకు ఎలాంటి రసాయనిక ఎరువులు లేని నాణ్యమైన ఆరోగ్యవంతమైన ఆహార పంటలు అందించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాకేష్ రైతు ఎండి సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

